క్లుప్తంగా

ఇఫ్తార్ విందు



ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణం చెరువు సమీపంలోని మసీదులో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ రాష్ట్ర శాసనమండలి ప్రోటెం చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. కార్పొరేటర్ పుష్పనగేష్, ఆదర్శ్ రెడ్డి, పరమేశ్ యాదవ్‌లు పాల్గొన్నారు.

గణేశ్‌గడ్డ దేవస్థాన అర్చకుడికి ఉగాది పురస్కారం



అవార్డు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

పటాన్‌చెరు టౌన్: చిక్కడపల్లి శిఖరం ఆర్ట్ క్రియేటర్స్ వారి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారం అందజేశారు. శోభకృత్ నామ సంవత్సరం సందర్భంగా హిందు ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్న గణేశ్‌గడ్డ దేవస్థాన అర్చకులు జగదీశ్వర్ స్వామిని పురస్కారానికి ఎంపిక చేశారు. శుక్రవారం ఈ పురస్కారంను ఉప్పల శ్రీనివాస్ గుప్తా, బ్రహ్మశ్రీ చిట్టిపెద్ది రామశర్మ, బ్రహ్మశ్రీ మల్లికార్జున్ అందజేశారు.

బీజేపీ డివిజన్ అధ్యక్షుడిగా నాగరాజు



నియామక పత్రం అందజేస్తున్న నరేందర్ రెడ్డి

పటాన్‌చెరు టౌన్: బీజేపీ 113 డివిజన్ అధ్యక్షుడిగా నాగరాజు యాదవ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాగరాజు యాదవ్ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఇన్‌చార్జి జయశ్రీ, రామకృష్ణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ లో కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

బసవేశ్వరుడి మార్గం అనుసరణీయం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: బసవేశ్వరుడి బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. సమాజంలో మనుషులందరూ సమానమేనని, శ్రమకు మించిన సౌందర్యం లేదంటూ 12వ శతాబ్దంలోనే ఆయన ప్రచారం చేశారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తన పూర్వజన్మ సుకృతమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నెల 16వ తేదీన బీరంగూడ చౌరస్తాలోమహాత్మ బసవేశ్వరుడి కాంస్య విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను గురువారం రాత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి విస్తరణలో భాగంగా తొలగించిన బసవేశ్వరుడి విగ్రహ స్థానంలో రూ.30లక్షలతో కాంస్య విగ్రహాన్ని తయారు చేయించినట్లు పేర్కొన్నారు. విగ్రహ ఆవిష్కరణకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు వస్తారని చెప్పారు.

దాహార్తిని తీర్చేందుకే..



చలివేంద్రం ప్రారంభిస్తున్న శివశంకర్ రావు

హత్నూర(సంగారెడ్డి): దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలని బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు శివ శంకర్ రావు అన్నారు. హత్నూర మండలం గోవిందరాజు పల్లి గ్రామంలో సాయి కిరణ్, కుమార్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులకు దాహం తీర్చేందుకు ఇవి ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గమ్యం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సురేందర్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కుంకుమార్చన



పూజ చేస్తున్న మహిళలు

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల గ్రామంలోని కల్యాణ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కుంకుమార్చన చేపట్టారు. ప్రతి శుక్రవారం స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించటం సంతోషంగా ఉందని మహిళలు చెప్పారు.

జోరుగా మట్టి దందా..!

- రాత్రి సమయంలో తరలింపు
- పాడవుతున్న రోడ్లు
- తరచు ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు



మట్టిని తరలిస్తున్న దృశ్యం (ఫైల్)



జిన్నారం(పటాన్‌చెరు): రాత్రి సమయంలో అక్రమార్కులు నల్లమట్టిని రవాణా చేస్తున్నారు. ఈ మట్టిని సమీపంలోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. పెద్ద, పెద్ద వాహనాల రాకపోకలతో రోడ్లు చెడిపోతున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులు ఇటు వైపు చూడకపోవడం గమనార్హం. నర్సాపూర్, హత్నూర ప్రాంతాల నుంచి మట్టిని రాత్రి సమయంలో తరలిస్తున్నారు. వాటిని గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి, అన్నారం, దోమడుగు గ్రామాల్లోని ఇటుక బట్టీలకు చేరవేస్తున్నారు. భారీ టిప్పర్లు రోడ్లపై నడుస్తుండటంతో రోడ్లు గుంతలమయంగా మారుతున్నాయి. రోడ్లపై మట్టి పెడ్డలు పేరుకపోతున్నాయి. అన్నారం నుంచి జంగంపేట వరకూ టిప్పర్ వాహనాల రాకపోకల వల్ల రోడ్డు చెడిపోయింది. రోడ్లపై మట్టి పేరుకపోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం సమయంలో దుమ్మూ, ధూళీతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. రెవెన్యూ, పోలీసు అధికారులతో పాటు గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రోత్సాహంతో ఈ మట్టి దందా నడుస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు భారీ వాహనాలను నడుపుతుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంలో స్పందించి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

> **చర్యలు తీసుకుంటున్నాం**
>
> మట్టిని తరలించేవారు నిబంధనలు తప్పక పాటించాలి. అనుమతులు లేని టిప్పర్లు, యజమానులపై చర్యలు తీసుకుంటున్నాం.
>
> –సుజాత, తహసీల్దార్, గుమ్మడిదల

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు



ఎమ్మెల్యేతో నాయకులు, దాదిగూడెం గ్రామస్తులు

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. దాదిగూడెంలో నీటి సమస్య ఉందని, తక్షణమే పరిష్కరించాలని శుక్రవారం ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే స్పందించిన ఆయన రూ.3లక్షలతో బోరు వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ ఆంజనేయులు, శివరాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్



పూజలో నీలం మధు

పటాన్‌చెరు టౌన్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు పట్టణం గౌతంనగర్ కాలనీలో హనుమాన్ దేవాలయంలో మరాఠా సేన ఆధ్వర్యంలో నిర్వహించిన అఖండ హరినామ ముగింపునకు ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు నీలం మధును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన నాయకులు మెట్టు రాజు, సాయిబాబు ముదిరాజ్, నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు శ్రీధర్, నిర్వాహకులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని సీతరామపురం కాలనీ, జేపీ కాలనీ, కటికబస్తీలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు సాయి బాబు, మెట్టు రాజు తమవంతు సాయంగా నాలుగు కుటుంబాలకు రూ.10 వేలతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. సీతరామపురం కాలనీలో వారు దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేశారు.

సంత్ శ్రీగురు రవిదాస్ బోధనలు స్ఫూర్తిదాయకం



పూజలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): సమాజంలో అసమానతలు తొలగించడానికి సంత్ గురు రవిదాస్ చేసిన బోధనలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం బొంబాయి కాలనీ సంత్ శ్రీగురు రవిదాస్ దేవాలయ 17వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మోచి కులస్తులకు సామాజిక భవనం నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎల్‌ఐజీ కాలనీలో విద్యా భారతి పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్పనగేష్, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, పరమేశ్ యాదవ్, పృథ్వీరాజ్‌లు పాల్గొన్నారు.

రంజాన్‌ను సోదరభావంతో జరుపుకోవాలి

సదాశివపేట(సంగారెడ్డి): రంజాన్‌ను సోదరభావంతో జరుపుకోవాలని చింతా సాయికుమార్ పేర్కొన్నారు. గురువారం ఫయాజ్‌నగర్ కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ పట్టణ యువత అధ్యక్షుడు బిట్ల ప్రేమ్‌కుమార్, చోటు, నజీర్‌పటేల్, ముబిన్, తదితరులు పాల్గొన్నారు.

బెంచీల అందజేత

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రాజోల ప్రభుత్వ పాఠశాలకు హెల్పింగ్ హ్యాండ్ ఫర్ పూర్ సంస్థ ఆధ్వర్యంలో బెంచీలను అందజేశారు. రూ.లక్ష విలువ చేసే బెంచీలను విద్యార్థుల సౌకర్యార్థం అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున్, ఎస్ఎంసీ చైర్మెన్ దశరథ్, ఉపాధ్యాయులు జయప్రకాశ్, విజయ్‌కుమార్, సంస్థ నిర్వాహకులు భరత్‌కుమార్, కార్తిక్, భానుచందర్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

న్యాల్‌కల్(జహీరాబాద్): ముంగి ఆదిలక్ష్మి ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. ఆలయంలోని అమ్మవారికి పూర్ణాహుతి, అభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహరాజ్ భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి



పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లలితా సోమిరెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): క్రీడాకారులను ప్రోత్సహించాలని తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లేపల్లి లలితా సోమిరెడ్డి అన్నారు. శుక్రవారం ఈదులనాగులపల్లిలో శంషాబాద్ నరసింహులు జ్ఞాపకార్థం అతని సోదరుడు కౌన్సిలర్ శంషాబాద్ రాజు ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఆరోగ్యం చేకూరుతుందన్నారు. దీంతో పాటు వారిలో ఉన్న ప్రతిభను బయటికి తీయొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డిలు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

జోగిపేట(అందోల్): టెన్త్ పేపర్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేశ్ పేర్కొన్నారు. శుక్రవారం జోగిపేటలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం రాష్ట్ర ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. పదోతరగతి పేపర్ లీకేజీ బాధాకరమన్నారు. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, శ్రీకాంత్, ఉదయ్ కుమార్, మహేశ్, జ్ఞానేశ్వర్, దుర్గాప్రసాద్, రాహుల్ రెడ్డి, సచిన్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



నిరసన ర్యాలీలో ఎస్ఎఫ్ఐ నాయకులు

దర్గా అభివృద్ధికి సహకరిస్తా

కార్పొరేటర్ పుష్పనాగేష్‌యాదవ్



పూజలు చేస్తున్న పుష్పనాగేష్‌యాదవ్

సదాశివపేట(సంగారెడ్డి): గొట్టిపల్లి దర్గా అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం అందిస్తానని కార్పొరేటర్ పుష్పనాగేష్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ రోడ్డులోగల గొట్టిపల్లి దర్గా వద్ద కంబాపల్లి సర్పంచ్ పెద్దగొల్ల శ్రీహరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు కందురు(విందు) నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పనాగేష్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షుడు గడ్డమీది సత్యనారాయణ, కొత్తగొల్ల సోమశేఖర్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆరిఫొద్దీన్, జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్ తనయుడు చింతా సాయికుమార్, సర్పంచులు నవీన్‌యాదవ్, నగేష్‌గౌడ్, ఏసయ్య, హన్మంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దత్తగిరిలో కర్ణాటక మాజీ మంత్రి పూజలు



ఝరాసంగం(జహీరాబాద్): బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి, బీదర్ సౌత్ ఎమ్మెల్యే బండెప్ప కాకాపూర్, సదాశివపేట ఎంఆర్ఎఫ్ కార్మిక సంఘం నాయకులు రాములు వేరువేరుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఆశ్రమానికి వచ్చిన వారికి ఆశ్రమ పీఠాధిపతి 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. జ్యోతిర్లింగాల వద్ద స్వామివారికి అభిషేకం మహా మంగళహారతి తదితర పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నారాయణ, కాంట్రాక్టర్ రాజు పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

రాయికోడ్(అందోల్): మండలంలోని పాంపాడ్‌లో వీఆర్ఏ సంగయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ప్రభులు, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, సంగయ్య కుటంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. వీఆర్ఏలు రత్నం, వీరేందర్, ఇస్మాయిల్, నయూమ్, నారాయణ, గోపాల్, విఠల్, పాల్గొన్నారు.

భవానీ మాతా పల్లకి ఊరేగింపు

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లిలో తుల్జాభవానీ మాతా జాతర కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం పల్లకి సేవా నిర్వహించారు. శివసత్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కర్నాటక, మహారాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భవానీ మాతను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన వితరణ చేశారు. పలువురు రాజకీయ నాయకులు కూడా అమ్మను దర్శించుకున్నారు.

రేపు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం

సంగారెడ్డి టౌన్: ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం ఆదివారం నిర్వహిస్తారని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించబోయే విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. విశ్రాంతి ఆర్టీసీ ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాణిక్యం

నారాయణఖేడ్: భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్యం అన్నారు. పూలే, అంబేడ్కర్ సందేశ్ బైక్ యాత్రను ఖేడ్‌లో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ వాటిని కాలరాస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. కేవీపీఎస్ జిల్లా, డివిజన్ బాధ్యులు నర్సింహులు, చిరంజీవి, ప్రవీణ్, గణపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రార్థనలు

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కౌన్సిలర్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్, మొగుడంపల్లిలో క్రైస్తవ సోదరులు గుడ్‌ఫ్రైడే వేడుకలను నిర్వహించారు. మానవాళి పాపాలను పోగొట్టడానికి యేసు క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ గుడ్‌ఫ్రైడే జరుపుకుంటున్నారు. కల్వరి టెంపుల్‌లో మత ప్రచారకులు సతీశ్ సందేశం ఇచ్చారు.

జన్మదిన వేడుకల్లో రాజనర్సింహ



జోగిపేట(అందోల్): తాలెల్మా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు గంగాధర్ అశోక్ జన్మదిన వేడుకలు శుక్రవారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ హాజరై కేక్ కట్ చేయించి తినిపించారు.

వేతనాలు విడుదల చేయండి

మునిపల్లి(అందోల్): ఆయా పాఠశాలలో పని చేస్తున్న పార్ట్‌టైం స్వీపర్ల వేతనాలు విడుదల చేయాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దలోడి బస్వరాజ్‌పటేల్ సంబంధిత అధికారులను శుక్రవారం కోరారు.

సంక్షిప్త వార్తలు

◆ ప్రతీ ఒక్కరు చదువుకోవాలి

ఝరాసంగం(జహీరాబాద్): నేటి సమాజంలో ప్రతీ ఒక్కరు చదువుకోవాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సూచించారు. జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని కృష్ణాపూర్‌లో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు గ్రామంలో అధికారిక విద్య, సాధారణ ఉపాధి లేని యువత అనే అంశంపై సర్వే నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి 15నుంచి 29 వయస్సు గల యువత వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి ఎస్ రాములు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

◆ రాములుకు సన్మానం

జహీరాబాద్ టౌన్: కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎంజీ.రాములును తెలంగాణ బంజార ఎంప్లాయీస్ సేవా సంఘం(టీబెస్) శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరాం రాథోడ్, అర్జున్ చవాన్, తుకారాం చవాన్, హన్మంత్ పవార్, శ్రీనివాస్ బాణోత్, దేవిసింగ్ రాథోడ్, జైసింగ్ చవాన్, సర్వేయర్ లాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

◆ కొనసాగుతున్న ఉర్సు

సదాశివపేట(సంగారెడ్డి): ప్రియదర్శిని కాలనీ వై జంక్షన్ సమీపంలోగల హజరత్ ఖైరోద్దీన్ బాబా ముజరద్ లాహుతి హజ్రత్ హాజీ అబ్దుల్ రహమాన్ ఉర్సు రెండు రోజుల నుంచి కొనసాగుతుంది. గురువారం రాత్రి పాత పేరుమాళ్ల హనుమాన్ మందిరం సమీపంలోని మహబూబ్ సుభాని దర్గా నుంచి సంధలు బయలు దేరి శుక్రవారం దర్గా వరకూ ఊరేగింపు నిర్వహించారు. ఉర్సు నిర్వాహకుడు బండల్ల కొండయ్య గౌడ్ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులిమామిడి రాజు, వార్డు కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యంగౌడ్ పాల్గొన్నారు.

◆ బలగం సినిమా ప్రదర్శన

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలో బలగం సినిమాను శుక్రవారం ప్రదర్శించారు. ఎన్ఎంఆర్ యువసేన, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ఆధ్వర్యంలో పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేశారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు సినిమాను చూసేందుకు బారులు తీరారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఈ సినిమా ఉందని, ఇలాంటి సినిమాలు మరిన్న రావాలని ప్రజలు ఆకాంక్షించారు.

◆ సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

న్యాల్‌కల్(జహీరాబాద్): హద్నూర్ గ్రామంలో బీఆర్ఎస్ రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ తదితరులు లబ్ధిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షబ్బీర్ ఖాన్ పాల్గొన్నారు.

◆ మృతుల కుటుంబీకులకు పరామర్శ

నారాయణఖేడ్: ఖేడ్ పట్టణానికి చెందిన కమ్మరి శివరాజ్ కాశీ విశ్వేశ్వర ఆలయంలోని గర్భగుడిలో గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలుసుకుని మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు సురేశ్ షెట్కార్ శుక్రవారం మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యులు శంకరయ్యస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవాచారి, సుభాశ్ పటేల్, వీరశెట్టి, నారాయణ, శాంతయ్యస్వామి పాల్గొన్నారు.

◆ ప్రభుత్వ భూమిని కాపాడాలి

పటాన్‌చెరు: అమీన్‌పూర్‌లోని సర్వే నెంబర్ 462లోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని కాంగ్రెస్ నాయకుడు బాశెట్టి అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తప్పుడు పద్ధతిలో విలువైన ప్రభుత్వ భూమిని ఇతరులకు కేటాయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఆ భూమిని ఎవరికి కేటాయించారో అధికారులు స్పష్టం చేయలేదన్నారు. ఈ విషయంలో న్యాయ పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

◆ గౌనబాద్ తండాలో సేవాలాల్ మహరాజ్ జాతర

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలంలోని గౌనబాద్ తండాలో శ్రీ సేవాలాల్ మహరాజ్ జాతర శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయమోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు సంజీవ్, ఈశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింగ్ తదితరులు పూజలు నిర్వహించారు.

◆ మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు



జోగిపేట(అందోల్): రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను నియమించినందుకు గాను శుక్రవారం హైద్రాబాద్‌లో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామారావును అందోలు మండల బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.